క్లుప్తంగా

మానసిక వికలాంగుల అభ్యున్నతికి కృషి చేయాలి

జంగారెడ్డిగూడెం: మానసిక వికలాంగుల అభ్యున్నతికి సమాజంలో ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఇందిరా నగర్ కాలనీలోని భవిత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మానసిక వికలాంగ చట్టాలపై న్యాయవాదులు అవగాహన కల్పించారు. విద్యార్థులకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి ఏవీవీ భువనేశ్వరి, న్యాయవాదులు మేకల రామమోహనరావు, బండారు లతాకుమారి, బల్లే సాయికుమారి, భవిత పాఠశాల నిర్వాహకురాలు జి.రజిని పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సమావేశం

పోలవరం రూరల్: ఉపాధి హామీ పథకంలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేపట్టే పనులపై స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఏపీవో జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో చేపట్టే పనులకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించి ఆ గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు అవసరమైన వివిధ పనులను నిర్దేశించిన నిబంధనల మేరకు చేపట్టాలన్నారు. గ్రామసభలో నిర్ణయించిన పనులకు ఎస్టిమేట్‌లు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా రైతులకు, గ్రామస్తులకు అవసరమైన పనులు గుర్తించి పూర్తి చేయడం వల్ల ప్రజలకు ఉపయోగం ఉంటుందన్నారు. ఎంపీడీవో జి.శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

భూగర్భ జలాలను కాపాడుకోవాలి



భూగర్భ జలాల ఆవశ్యకతను వివరిస్తున్న శాస్త్రవేత్తలు

కామవరపుకోట: రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు బిరుదుగట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ భూగర్భ జలాల శాస్త్రవేత్తలు ద్వారా విద్యార్థులకు నీటి వినియోగంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ భూగర్భ జలాల శాస్త్రవేత్త విజయ్‌కుమార్ మాట్లాడుతూ మానవ మనుగడ ముందుకు సాగాలంటే నీటి ఆవశ్యకత ఎంతో ఉందని, ఇప్పటికే భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయని, నీటిని పరిరక్షించే దిశగా ప్రతిఒక్కరూ బాధ్యతగా నీటి వినియోగం తగ్గించాలని కోరారు. భూగర్భ జలాల ఆవశ్యకతను, నీటి వినియోగం, నీటి నిల్వలు పెంచడం మొదలగు విషయాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చల్లా వెంకట్రావు, కళావతి, దుర్గాప్రసాద్, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు బొడ్డు రాములు, ఉపాధ్యాయులు రమేష్, మురళి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ కడిమి రమేష్

కామవరపుకోట: కేఎస్ రామవరంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని జెడ్పీటీసీ, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ కడిమి రమేష్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలోని విద్యార్థుల హాజరు వివరాలను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం లోపం లేకుండా చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా విద్యార్థులకు, బాలింతలకు, గర్భిణులకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం వారికి ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వారి ఆరోగ్య సమాచార వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, తడికలపూడి సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీరాకుమారి ఉన్నారు.

నేడు జలకళ బోర్ల పంపిణీ

కొయ్యలగూడెం: వైఎస్సార్ జలకళ బోర్లు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఏపీవో కె.నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు చేతుల మీదుగా లబ్ధిదారులైన రైతులకు వీటిని పంపిణీ చేస్తారన్నారు. మొత్తం ఏడు యూనిట్లు మంజూరు కాగా ఇందులో నాలుగు రాజవరం పంచాయతీ పరిధిలో మరో మూడు యర్రంపేట పంచాయతీ పరిధిలోని రైతులకు అందజేస్తున్నామని చెప్పారు.

37 మందికి ఉపాధి

బుట్టాయగూడెం: నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త కార్యాలయంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినీ జాబ్‌మేళా నిర్వహించారు. సుమారు 108 మంది యువత పాల్గొనగా 37 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారని సుధాకర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ, టీమ్ లీస్, జె గ్రూప్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

సామాన్యుడికి ఉచిత కార్పొరేట్ వైద్యం

ద్వారకాతిరుమల: సామాన్యుడికి సైతం కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని సూర్యచంద్రరావుపేటలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తలారి వైద్య శిబిరంలో రోగులకు అందుతున్న సేవలు, సౌకర్యాలపై వైద్యులను ఆరాతీశారు. ఆ తరువాత పలువురు రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. జగనన్న లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని వైద్యులకు ఆయన సూచించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో అందరికీ నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్టు చెప్పారు. ఖరీదైన విద్య, వైద్యం, వసతిని సామాన్య ప్రజలకు జగనన్న చేరువ చేశారని అన్నారు. వీటిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు తమ ప్రభుత్వంపై బురద చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. జగనన్న చేస్తున్న మేలును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్ ప్రత్తిపాటి మహలక్ష్ముడు (యోహాను), గుమ్మడి శ్రీను, బోరుగడ్డ రాజారావు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, తహసీల్దార్ పి.సతీష్, ఎస్సై టి.సుధీర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ టి.మేరి, అంగన్‌వాడీ కార్యకర్తలు సీహెచ్ సుఖేసిని, సీహెచ్ సుమతి, పి.శైలజ, సీహెచ్ నాగలక్ష్మి సింధు, కె.నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ నేతలు తదితరులున్నారు.

పంగిడిగూడెంలో...

జంగారెడ్డిగూడెం రూరల్: పంగిడిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, వైఎస్సార్ సీపీ నాయకులు కొప్పుల రవిచంద్రరెడ్డి, గంజి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రామానుజపురంలో...

కొయ్యలగూడెం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రామానుజపురం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. తహసీల్దార్ పాసం నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ గంజిమాల రామారావు, సర్పంచ్ అడప నాగలక్ష్మి పాల్గొన్నారు. 310 మంది ప్రజలు వివిధ రుగ్మతల గురించి పరీక్షలు చేయించుకోగా అందులో 8 మందికి మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం ఉన్నత ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు ఎంపీహెచ్‌వో సుబ్రహ్మణ్యం తెలిపారు. ఐసీడీఎస్ పీవో స్వర్ణకుమారి, సూపర్‌వైజర్ వెంకాయమ్మల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్‌ను ప్రజాప్రతినిధులు సందర్శించి వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బుధవారం మంగపతిదేవిపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, కన్వీనర్ గేలం ధర్మరాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సీహెచ్ దుర్గాప్రసాద్, ఎస్‌కే బాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం ప్రభుత్వ లక్ష్యం

కామవరపుకోట: ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ, జిల్లా విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ కడిమి రమేష్ అన్నారు. కేఎస్ రామవరంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డీవీ సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, డాక్టర్ సునీల్ వర్మ, డాక్టర్ రమేష్, ఎంఈఓ–2 చిన్నం ప్రశాంత్‌కుమార్, మాజీ సర్పంచ్ బోనాల సీతారత్నం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పాతపట్టిసీమలో...

పోలవరం రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వైద్యశిబిరాలకు ప్రజా స్పందన విశేషంగా లభించిందని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. పోలవరం మండలం పాతపట్టిసీమ గ్రామ సచివాలయం వద్ద మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో వైద్యాధికారులు 300 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.సుమతి, సర్పంచ్ ఎస్.శ్రీరామచంద్రమూర్తి, ఎంపీటీసీ ఆకుల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముడిచెర్లలో జగనన్న ఆరోగ్య సురక్ష

లింగపాలెం: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య రక్షణే సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ధ్యేయమని వైస్ ఎంపీపీ మట్టా సురేష్ అన్నారు. ముడిచెర్ల గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ రావి రమాదేవి ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు చేతుల మీదగా మందులు, కిట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ ములంగి హేమ ప్రభాకరరెడ్డి, ఎంపీడీఓ ఎస్ ఆశీర్వాదం, మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, మండల వైఎస్సార్ సీపీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు, పార్టీ నాయకులు రావి కొండయ్య, మండలపు నరసింహరావు, నూతులపాటి శ్రీను, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిగూడెంలో...

టి.నరసాపురం: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తున్నట్లు జంగారెడ్డిగూడెం డీఎల్‌పీవో ఎండీ రజావుల్లా అన్నారు. మంగళవారం మర్రిగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రజావుల్లా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం అన్నారు. దూరప్రాంతాల్లో ఉన్న వైద్యశాలలకు వెళ్లనవసరం లేకుండా కార్యక్రమం ద్వారా వైద్యసేవలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. డెంగీ, మలేరియా, బీపీ, సుగర్ వంటి 9 రకాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ డి.లక్ష్మి వెంకటేశ్వరరావు, సర్పంచ్ సోయం బిందు, ఎంపీడీఓ మంగాకుమారి, ఎంఈఓ కళ్యాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, కురసం నిరీక్షణరావు, పంచాయతీ కార్యదర్శి ఎల్.నాగలక్ష్మి, మండల వైద్యాధికారులు ఫణీంద్ర బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి

చింతలపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల సచివాలయాల కన్వీనర్ తల్లాబత్తుల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. రాఘవాపురం సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకు వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటిద్దకే వచ్చి వైద్యులు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. శిబిరంలో నిపుణులైన వైద్యులతో పాటు పీహెచ్‌సీ వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ కార్డులను అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోంద్రు వజ్రకిషోర్, తహసీల్దార్ కృష్ణ జ్యోతి, ఎంఈఓ –2 కిరణ్ బాబు, చుండూరి కిషోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ద్వారకాతిరుమల: సూర్యచంద్రరావుపేటలో వృద్ధురాలికి దగ్గరుండి వైద్య పరీక్షలు చేయిస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



జంగారెడ్డిగూడెం రూరల్: పంగిడిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

బుట్టాయగూడెం: ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ వైద్య రంగంలోనే విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని అచ్చియ్యపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను బాలరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన కూడా రక్త పరీక్షలు చేయించుకున్నారు. గ్రామంలోని ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యులతో ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతోపాటు మందులను కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలరాజు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కారం శాంతి, జెడ్పీటీసీ మొడియం రామతులసి, పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, సొసైటీ అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాజీ సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు బాజీ, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ ఎస్ఎస్ శాంతి తదితరులు పాల్గొన్నారు.



బుట్టాయగూడెం: అచ్చియ్యపాలెంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రక్త పరీక్షలు చేయించుకుంటున్న పోలవరం ఎమ్మెల్యే బాలరాజు



కొయ్యలగూడెం: రామానుజపురం ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యసేవలు పొందుతున్న ప్రజలు



కామవరపుకోట: కేఎస్ రామవరంలో కిట్లను అందజేస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ రమేష్



పోలవరం రూరల్: పట్టిసంలో ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారి



చింతలపూడి: రాఘవాపురం సచివాలయం వద్ద ఆరోగ్య సురక్ష కార్డును అందజేస్తున్న దృశ్యం



టి.నరసాపురం: మర్రిగూడెంలో పోషకాహార ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బుట్టాయగూడెం: రైతు సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం బుట్టాయగూడెం మండలంలోని సన్న, చిన్నకారు రైతులకు జలకళ పథకంలో మంజూరైన ఉచిత విద్యుత్ బోర్లను బాలరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్న పథకంలో జలకళ పథకం కూడా ఒకటని అన్నారు. ఈ పథకంలో రైతులకు బోర్లు వేయడంతోపాటు ఉచితంగా విద్యుత్ సదుపాయం కూడా కల్పించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. బుట్టాయగూడెం మండలంలో 14 మంది చిన్న, సన్నకారు రైతులకు ఇప్పటికే బోర్లు వేసి వారికి సుమారు రూ.83 లక్షల వ్యయంతో విద్యుత్ మోటర్లు, పరికరాలను అందజేస్తున్నామని అన్నారు. రైతుల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని అన్నారు. రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. రైతుల పంటలకు ప్రభుత్వం పగటిపూట 8 గంటలు నిరంతరంగా కరెంటు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్ పెట్టిన ఘనత ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్‌లు తెల్లం వెంకాయమ్మ, జోడే సత్యదుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు అల్లూరి రత్నాజీరావు ఆరేటి సత్యనారాయణ, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ బాబ్జీ, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు చిక్కాల దుర్గాప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కారం వెంకటరమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ సింగులూరి రవికుమార్, ఏపీఓ షేక్ ఖాదర్‌వల్లి, జేఈ ఎ.సృజన, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



బుట్టాయగూడెంలో రైతులకు ఉచిత విద్యుత్ మోటర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో జనం మెచ్చిన పాలన

- సీఎం వైఎస్ జగన్ పాలనలో గడపగడపలో సంతోషం
- నాలుగేళ్లలో ప్రతి గడపకూ అందిన సంక్షేమ పథకాలు
- పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



స్వర్ణవారిగూడెంలో ప్రభుత్వ పథకాలు వివరించి బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు మెచ్చిన పాలన అందిస్తుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలంలోని స్వర్ణవారిగూడెంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి అనేక పథకాల అమలుతో రాష్ట్రానికి దేశంలోనే మంచి గుర్తింపు వచ్చిందన్నారు. వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారిని కూడా ఆర్థికంగా ఆదుకుంటున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని చెప్పారు.

విద్యుత్ మోటర్ల పంపిణీ

జీలుగుమిల్లి మండలంలో జలకళ పథకంలో మంజూరైన విద్యుత్ మోటర్లను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు స్వర్ణవారిగూడెంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ జీలుగుమిలి మండల పరిధిలో సుమారు ఐదుగురు రైతులకు రూ.27 లక్షల వ్యయం గల విద్యుత్ మోటర్లు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం జరిగిందని చెప్పారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

స్వర్ణవారిగూడెంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో రైతుభరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్, గ్రామ సచివాలయం భవనాలను నిర్మించి ప్రజలకు అన్ని రకాల సేవలు ప్రజలకు అందుబాటులోకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని తెలిపారు. అలాగే టి.గంగన్నగూడెం, స్వర్ణవారిగూడెం సచివాలయ పరిధిలో సుమారు రూ.40 లక్షల వ్యయంతో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎస్సీ కాలనీలో రూ.10 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, జెడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్సా పోసమ్మ, వైస్ ఎంపీపీ సోమగాని శ్రీనివాసరావు, ఎంపీటీసీలు మొడియం వెంకటలక్ష్మి, సర్పంచ్ కోర్సా వెంకటలక్ష్మి, సున్నం సురేష్, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి, నాయకులు గూడవల్లి శ్రీనివాస్, చాట్రాతి భవానీ, కఠారి రాఘవులు, ఎంపీడీవో కె.కృష్ణప్రసాద్, తహసీల్దార్ జి.సుందర్‌సింగ్, ఎస్సై చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ దళిత బహుజన శ్రామిక సంఘం మహాసభ


జంగారెడ్డిగూడెం: ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ దళిత బహుజన శ్రామిక సంఘం ఏలూరు జిల్లా 5వ మహాసభ మంగళవారం జంగారెడ్డిగూడెంలో నిర్వహించారు. స్థానిక ఎంబీ సోషల్‌క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు దేరంగుల చిన్నారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ బహుజన ప్రజారాజ్యం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిశెట్టి రాము మాట్లాడుతూ ఆదివాసీ, దళితులు, బహుజనులు, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయన్నారు. మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్, హర్యానా రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు బాధాకరం అన్నారు. ఆదివాసీ దళిత బహుజన శ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట రామారావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజావ్యతిరేక పాలకులను గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఏపీ ప్రగతిశీల మహిళా హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మళ్ల దుర్గా మహాలక్ష్మి, నాయకులు కొకిరిపాటి జానకి, రాజు, కిప్పల పున్నయ్య, బత్తుల సుబ్బారావు, ఎ.సీతారామ్, సీహెచ్ వెంకట్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో 9 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

లింగపాలెం: ధర్మాజీగూడెం శివారులో ఉన్న బావిలో పడి ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రాచూరి శ్యామ్ (35) మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం శివారులో ఉన్న బావిలో శవమై కనిపించాడు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడా లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడా అని పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనపై మృతుడి భార్య సుస్మిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



బావిలో పడి మృతి చెందిన శ్యామ్

16న ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

కొయ్యలగూడెం: బయ్యనగూడెం గ్రామంలో వేంచేసిఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి ఈనెల 16వ తేదీన శంకుస్థాపన నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలోని పెద్ద రామాలయం వద్ద ఆలయ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. జాతీయ ప్రధాన రహదారికి అనుకుని రామకోనేరు గట్టుపై ప్రస్తుతం చిన్న మందిరంలో కొలువుదీరి ఉన్న అమ్మవారి కోసం నూతన ఆలయ నిర్మాణాన్ని సంకల్పించామన్నారు. బ్రహ్మశ్రీ అనిపెద్ది వెంకట నరసింహ శర్మ పర్యవేక్షణలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. శంకుస్థాపన పూజాది కార్యక్రమాలు ఉపసర్పంచ్ కోరుకొండ లలిత, విఘ్నేశ్వరరావు దంపతుల చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: వివాహిత ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ ఎస్.ఉమామహేశ్వరరావు తెలిపారు. వివరాల ప్రకారం జంగారెడ్డిగూడెం మంలం వెంకటదేవీపురానికి చెందిన సౌజన్యకు, హైదరాబాద్ బోరబండకు చెందిన వేలుపుకొండ మణికంఠతో రెండేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక పాప పుట్టింది. మణికంఠ మద్యానికి బానిసై అదనపు కట్నం తీసుకురావాలని మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని, ఇందుకు వేలుపుకొండ కృష్ణవేణి సహకరిస్తున్నట్లు బాధితురాలు సౌజన్య ఫిర్యాదులో పేర్కొంది.